క్లుప్తంగా

అన్నసమారాధన



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండల కేంద్రంలో ఉన్న షిర్డీ సాయిబాబా సమేత జ్ఞాన సరస్వతీ దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ధర్మకర్త వెంకటేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు కొబ్బరిచెట్ల ఫలసాయం వేలం

శ్రీకాకుళం కల్చరల్ : జిల్లా కేంద్రంలోని జీటీ రోడ్డులో జామియా మసీదు ప్రాంగణంలో ఉన్న 300 కొబ్బరి చెట్ల ఫలసాయానికి సంబంధించి డిసెంబరు 1న మధ్యాహ్నం 2 గంటలకు వేలం నిర్వహిస్తున్నట్లు మసీదు అధ్యక్షుడు మహిబుల్లాఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏడాది కాల వ్యవధికి ఈ పాట నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు రిఫండబుల్ డిపాజిట్ కింద రూ.2వేలు నగదు రూపంలో చెల్లించి పాల్గొనవచ్చని తెలిపారు. మసీదు కమిటీ సభ్యులు వేలంలో పాల్గొనేందుకు అనర్హులని స్పష్టం చేశారు. కొబ్బరి చెట్ల సంరక్షణ, కలుపు మొక్కల తీసివేత పనులు లీజుదారుని బాధ్యతని పేర్కొన్నారు. కొబ్బరి చెట్ల ఫలసాయం లీజు వక్ఫ్ చట్టానికి లోబడి ఉంటుందని, వేలం రద్దుకు, వాయిదా వేసేందుకు కమిటీకి పూర్తి హక్కు ఉంటుందని స్పష్టం చేశారు.

పరామర్శ..



సీతారాంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

రణస్థలం: పాతర్లపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు గొర్లె సీతారాం ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. ఆస్పత్రి నుంచి ఇంటికి వచ్చిన ఆయనను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ గురువారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సచివాలయ కన్వీనర్ మహంతి వెంకట అప్పలనాయుడు, చిత్రి ఈశ్వరరావు, పిన్నింటి రామకృష్ణ, మీసాల సత్యం పాల్గొన్నారు.

షిర్డీసాయికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో బాబా

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న ఏపీహెచ్‌బీ కాలనీలో షిర్డీ సాయి ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీనివాసశర్మ, కిరణ్‌శర్మల నేతృత్వంలో స్వామికి క్షీరాభిషేకాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


గురు దత్తాత్రేయస్వామికి పూజలు



స్వామికి అభిషేకాలు చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్ : బలగ నాగావళి తీరాన ఉన్న బాలత్రిపుర కాలభైరవ స్వామి ఆలయంలో గురు దత్తాత్రేయ స్వామికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠం నిర్వాకులు గణేష గురూజీ ఆధ్వర్యంలో స్వామికి అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు.

అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంఓ జి.లక్ష్మీనారాయణ

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రభుత్వ యాజమాన్య బడుల్లో చదువుతున్న విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలు మెరుగుపడేలా తీర్చిదిద్దే కార్యక్రమంలో ఉపాధ్యాయులంతా భాగస్వాములు కావాలని సమగ్రశిక్ష ప్రాజెక్ట్ అకడమిక్ మానిటరింగ్ అధికారి(ఏఎంవో) గుంట లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 29, 30 తేదీల్లో ఉపాధ్యాయులకు జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ముగిశాయి. తోటపాలెం ఎంపీయూపీ స్కూల్‌లో 45 పాఠశాలల ఉపాధ్యాయులతో గురువారం సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో హెచ్‌ఎం మురళీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురజాడ రచనలు స్ఫూర్తిదాయకం



శ్రీకాకుళం కల్చరల్: గురజాడ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సాహితీ సంస్థల ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్: గురజాడ అప్పారావు రచనలు నేటి సమాజానికి ప్రతిబింబాలుగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పలు సాహితీ సంస్థల ఆధ్వర్యంలో గురజాడ 108వ వర్ధంతి సభ గురువారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఎంవీఎస్ శర్మ గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల అర్పించారు. ప్రముఖ కథా రచయిత అట్టాడ అప్పలనాయుడు సనాతన ధర్మం- గురజాడ ఆలోచన అంశంపై ప్రసంగించారు. అనంతరం అరసం అధ్యక్షుడు నల్లి ధర్మారావు, జనసాహితీ ప్రతినిధి పి.ఎస్.నాగరాజు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుర్యచంద్రరావు, గురజాడ అధ్యయన వేదిక ప్రతినిధి పత్తి సుమతి, తెరవే కార్యదర్శి ఆర్.వి.రమణమూర్తి ప్రసంగించారు. సాహితీ స్రవంతి కన్వీనర్ కేతవరపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి బి.కుమారరాజు, సాహితీ చైతన్య కిరణాల ప్రతినిధి భోగెల ఉమామహేశ్వరరావు, గురిమెళ్ల విజ్ఞాన కేంద్రం ప్రతినిధి వి.జి.కె.మూర్తి, జామి భీమశంకర్, యు.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం న్యూకాలనీ: మహాకవి గురజాడ అప్పారావు జీవితం ఆదర్శప్రాయమని హయాతీనగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే ఏపీ వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి అన్నారు. గురజాడ అప్పారావు వర్ధంతి పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు కృషి చేశారని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్‌రాజు అన్నారు. కేంద్ర గ్రంథాలయంలో గురజాడ అప్పారావు వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ వి.వి.జి.ఎస్.శంకరరావు, కె.చిరంజీవులు, ప్రత్యూష, పి.మురళీకృష్ణ, పి.భానుమతి, పి.రామమోహన్, యు.కల్యాణి పాల్గొన్నారు.

ఎచ్చెర్ల, లావేరు: సంఘసంస్కర్త, కవి గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా లావేరు మండలం అదపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. హెచ్‌ఎం పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని ఆలపించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని, సమాజానికి మేలు చేసేలా ఐక్యతగా ఉండాలన్న విషయాన్ని గురజాడ ఆనాడే తెలిపారన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఉపాధ్యాయులు ఎస్.వి.రమణ, బొడ్డేపల్లి జగన్నాథరావు, పి.ఉదయ్‌కుమార్, జి.బాలకృష్ణ, కృష్ణారావు, జి.మురళి, రుద్రప్రతాప్, పి.లక్ష్మి పాల్గొన్నారు.



శ్రీకాకుళం న్యూకాలనీ: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జి.స్వరాజ్యలక్ష్మి



శ్రీకాకుళం అర్బన్: గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల: మాట్లాడుతున్న హెచ్‌ఎం

రాష్ట్రంలో అవినీతి రహిత పాలన



గార: కె.మత్స్యలేశంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు



శ్రీకాకుళం(పీఎన్ కాలనీ): జెండా ఎగురవేసిన ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, నాయకులు

గార: అవినీతి రహిత పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. గురువారం కె.మత్స్యలేశం సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికీ పథకాలను పారదర్శకంగా అందించడంలో ప్రభుత్వం విజయవంతమైందన్నారు. కుల, మత, ప్రాంతం అన్న బేధం లేకుండా అర్హులందరికీ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పీస గోపి, సర్పంచ్ బి.లలిత, బి.ఎర్రన్న, వైస్ ఎంపీపీ అరవల రామకృష్ణ, పీస శ్రీహరిరావు, మైలపల్లి చంద్రమతి వాసుదేవరావు, కెప్టెన్ ఎర్రన్న, మైలపల్లి జగదీశ్వరరావు, గుజ్జల అప్పలరాజు, మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ప్రజలకు మంచిచేయాలనే ఆలోచన ఆచరణ ఉండాలే తప్ప ఎన్నేళ్ల అనుభవముందనేది కాదని వైఎస్సార్‌సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. చంద్రబాబుకు ఉన్న అనుభవంతో ప్రజలకిచ్చే స్కీముల్లో స్కాములు చేశారే తప్ప ప్రజలకు ఎక్కడా సంక్షేమ పథకాలు సక్రమంగా అందలేదన్నారు. శ్రీకాకుళం నగరంలో బాకర్‌సాహెబ్‌పేటలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొని పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో కళింగవైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి. పద్మావతి, చౌదరి సతీష్, పాలకొండ అప్పారావు, చల్ల అలివేలు, పి.సుగుణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి



బడివానిపేటలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజల్లోకి ప్రభుత్వ ప్రగతిని తీసుకువెళ్లటమే లక్ష్యంగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మొదలవలస చిరంజీవి తెలిపారు. బడివానిపేట గ్రామంలో గురువారం వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలిపే బోర్డును ప్రదర్శించారు. గ్రామంలో బుధవారం రాత్రి సహపంక్తి భోజనాలు, పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో పార్టీ అభిమానులు తమ ఇంటిపై పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. రానున్న సాధారణ ఎన్నికల్లో పార్టీ ఘన విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ముద్దాడ శంకర్, జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంబటి రాంబాబు, సర్పంచ్ కారి తాతారావు, నాయకులు బోర సాయిరాంరెడ్డి, మారుపల్లి రాజు పాల్గొన్నారు.

దేవరవలసలో..

జి.సిగడాం: మండలంలోని దేవరవలస గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంకరరావు, ఎంపీటీసీ సభ్యుడు తిరుమరెడ్డి విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు తిరుమరెడ్డి లక్ష్మణరావు, రమణ, వెంకటరావు, భూపతి సురేష్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త



మాట్లాడుతున్న శ్రీకాకుళం సైబర్ సెల్ ఎస్సై చింతాడ ప్రసాద్

- సోషల్ మీడియాతో అప్రమత్తంగా ఉండండి
- శ్రీకాకుళం సైబర్ సెల్ ఎస్సై చింతాడ ప్రసాద్
- మహిళా డిగ్రీ కళాశాలలో బీ సైబర్ స్మార్ట్‌పై అవగాహన సదస్సు

శ్రీకాకుళం న్యూకాలనీ: సోషల్ మీడియాతో యువత ముఖ్యంగా బాలికలు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం సైబర్ సెల్ ఎస్సై చింతాడ ప్రసాద్ సూచించారు. శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం 'బి సైబర్ స్మార్ట్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కింతలి సూర్యచంద్రరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండి జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆన్‌లైన్ యాప్ రుణాలు, ఆన్‌లైన్ జాబ్స్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాంలలో బ్లాక్ మెయిలింగ్‌లు, ఆన్‌లైన్ వివాహాల మేట్రిమోనీలో జరిగే మోసాలను వివరించారు. జిల్లాలో జరిగిన సైబర్ క్రైమ్‌ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు ఎవరికీ చెప్పకూడదన్నారు. ఇండియన్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమంటూ వచ్చే మెసేజ్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్మార్ట్‌ఫోన్‌ల విషయంలో నిర్లక్ష్యం పనికిరాదన్నారు. శ్రీకాకుళం దిశ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ బి.రేవతి మాట్లాడుతూ ఆడపిల్లల తమ జీవితాన్ని తామే నిర్మించుకోవాలని సూచించారు. ఆకర్షణకు లోనైతే జీవితాలు తారుమారవుతాయన్నారు. వాట్సాప్‌లు, ఇతర మాధ్యమాల్లో ప్రొఫైల్ పిక్చర్, స్టేటస్‌ల్లో ఫొటోస్ పెట్టుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు ఉత్పన్నమౌతున్నాయో వివరించారు. ఎవరికీ చెప్పుకోలేని సమస్యలు ఎదురైతే దిశా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించవచ్చన్నారు. తామే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ లెక్చరర్లు ఇ.శ్రీలక్ష్మి, ఎస్.మాధవీలత, ఎస్.వాణికుమారి, జి.సుమలత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకాడమిక్ కో–ఆర్డినేటర్ చింతాడ కృష్ణారావు ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎస్.పద్మావతి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ముగిసిన లక్ష తులసీదళార్చన పూజలు



పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: గుజరాతిపేటలో నారాయణ తిరుమల కొండపై వెలసిన వేంకటేశ్వరుని ఆలయంలో పది రోజులుగా నిర్వహిస్తున్న లక్ష తులసీదళార్చన పూజలు గురువారంతో ముగిశాయి. అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తుల గోత్రనామాలతో అర్చనలు చేయించారు. వేంకటరామానుజ సేవాదళం ఆధ్వర్యంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు.

150 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు స్థానిక వైద్యాధికారి బి.యశ్వంత్ ఆధ్వర్యంలో 150 మందికి గురువారం ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. సీజనల్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎంఎల్‌హెచ్‌పీ రమాదేవి, ఏఎన్ఎం పద్మావతి, సూపర్‌వైజర్లు, ఆశ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్‌పై వారికి హక్కు లేదు'

శ్రీకాకుళం అర్బన్ : ఇటీవల నూతన కమిటీ పేరుతో విడుదల చేసిన సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్‌పై ఎవరికీ ఎటువంటి హక్కులూ లేవని ట్రస్ట్ అధ్యక్షుడు గంజి ఎజ్రా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎస్ఆర్ గంజి స్థాపించిన సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్‌కు ఆయన మృతి తర్వాత ఇదివరకే కార్యవర్గం ఏర్పాటైందన్నారు. ఆ స్థలంలో కొత్త వ్యక్తులు ఏ రకమైన కార్యకలాపాలు చేసినా క్రిమినల్ చర్యలు, అట్రాసిటీ కేసులు తప్పవని గంజి ఎజ్రా స్పష్టం చేశారు.

వృద్ధురాలు అదృశ్యం



అంబటి లక్ష్మి

శ్రీకాకుళం క్రైమ్ : తల్లి కనిపించడం లేదంటూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మణరావు పేర్కొన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం తండ్యాంవలసకు చెందిన అంబటి లక్ష్మి తన భర్త లక్ష్మణరావు, కుమారులు రాజు, రామచంద్రరావు, కోడలు, మనుమలతో కలిసి ఉంటోంది. ఇంట్లో చిన్న తగాదాలు వచ్చేటప్పుడు కన్నవారి గ్రామమైన జలుమూరు మండలం అల్లాడపేట వెళ్లిపోతుంటుంది. ఈ క్రమంలో ఈ నెల 29న కొడవలి పట్టుకుని పొలానికి వెళ్తానని చెప్పగా కిలోమీటరు దూరంలో ఉన్న పొలానికి భర్త లక్ష్మణరావు సైకిల్‌పై దిగబెట్టి తిరిగి ఇంటికొచ్చేశాడు. అనంతరం అదే గ్రామానికి చెందిన తాతారావు బైక్‌ను లక్ష్మి ఆపి పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రి వద్ద దిగింది. ఎప్పటికీ ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు అల్లాడపేట ఫోన్ చేశారు. అక్కడికీ రాలేదని చెప్పడంతో పోలీసులను ఆశ్రయించారు. కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

సేవే 'మానవత' లక్ష్యం



శాంతిరథం ప్రారంభించి మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

శ్రీకాకుళం అర్బన్ : మానవత్వాన్ని సమాజంలో పెంపొందిస్తూ కష్టం వచ్చిన వారికి అండగా నిలవడమే ఏకైక లక్ష్యంగా మానవతా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తుందని సంస్థ వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి అన్నారు. మానవతా సంస్థ జిల్లా చైర్మన్ ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి అధ్యక్షతన శ్రీకాకుళం జెడ్పీ ఎదురుగా ఉన్న హౌసింగ్ బోర్డు కాలనీ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ భవనం వద్ద శాంతి రథం ప్రారంభించారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ డైరెక్టర్ శ్రీరామాంజనేయులరెడ్డి, రాష్ట్ర ప్రతినిధులు రాధాపుష్పవతి, జానకిరామరాజు, సంస్థ జిల్లా కన్వీనర్ దొంతం పార్వతీశం, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ రజనీకాంతరావు, వివిధ రంగాల ప్రముఖులు పి.జగన్మోహన్ రావు, సురంగి మోహన్‌రావు, నటుకుల మోహన్, దుర్గారావు, జామి భీమశంకర్, బలరామ కృష్ణారావు, ప్రొఫెసర్ కనకరాజు, కొమ్ము రమణమూర్తి, ఊణ్ణ నాగరాజు, ఆర్మీకాలింగ్ రమణ, గేదెల ఇందిరాప్రసాద్, పి.రాంగోపాల్, నక్క శంకరరావు, తర్లాడ అప్పలనాయుడు, సి.హెచ్. దుర్గారావు, ఎన్. అరుణకుమారి, బరాటం శ్రీరామ్మూర్తి, బరాటం లక్ష్మణరావు, బరాటం విశ్వేశ్వరరావు, బ్రహ్మకుమారీస్ బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి



అప్పయ్య మృతదేహం

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని డేఅండ్‌నైట్ సమీపంలోని సింధూర ఆస్పత్రి జంక్షన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు మృతి చెందినట్లు ట్రాఫిక్ ఎస్ఐ రామారావు పేర్కొన్నారు. ఎచ్చెర్ల మండలం పొన్నాడ పంచాయతీకి చెందిన సాధు అప్పయ్య (63) శ్రీకాకుళం సింహద్వారం సమీపంలో ఉన్న శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రికి మూడు రోజుల కిందట ఆపరేషన్‌కు వెళ్లాడు. బుధవారం రాత్రి డిశ్చార్జి అవ్వడంతో అదే పంచాయతీకి చెందిన ఆటోలో ఊరికి పయనమయ్యాడు. ఆటో డ్రైవర్ వెనుక ఉన్న చైనసపోర్టుతో ఉన్న లాక్ డోర్‌పై కూర్చోబెట్టాడు. సింధూర జంక్షన్‌కు వచ్చేసరికి అప్పయ్య కింద పడిపోవడంతో తలకు తీవ్రగాయమైంది. వెంటనే నగరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. గురువారం రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈయనకు భార్య లక్ష్మి, వివాహమైన ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి రిమ్స్‌కు తరలించారు. అప్పయ్య భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కరాటే పోటీల్లో సత్తా



పవన్‌కుమార్

రణస్థలం: నవంబర్ 23, 24, 26వ తేదీల్లో పాట్నాలో జరిగిన కరాటే పోటీల్లో రణస్థలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన ఎం.పవన్‌కుమార్ కాంస్య పతకం సాధించాడు. పిన్‌కాట్ సెలాట్ విభాగంలో అండర్–16లో 70 నుంచి 75 కిలోల బరువు విభాగంలో పాల్గొన్నాడు. జాతీయ స్థాయిలో 43 మంది పాల్గొనగా.. మూడో స్థానం సాధించాడు. పవన్‌కుమార్‌ను కళాశాల ప్రిన్సిపాల్ జి.సింహాచలం గురువారం ప్రత్యేకంగా అభినందించారు. రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

ముగిసిన అకడమిక్ కౌన్సిల్ సమావేశం



వివిధ అంశాలపై చర్చిస్తున్న ప్రిన్సిపాల్, సభ్యులు

శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా డిగ్రీ (అటానమస్) కళాశాల ఐదో అకడమిక్ కౌన్సిల్ సమావేశం ముగిసింది. గురువారం కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల మోడల్ పేపర్లు, మార్కుల విభజన, వ్యాల్యూ- యాడెడ్ కోర్సులు, కమ్యూనిటీ సర్వీసెస్ లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ ప్రాజెక్టులు, మేజర్- మైనర్ కోర్సులలోని సబ్జెక్టుల ఎంపిక తదితర అంశాలతో కూడిన అజెండాతో సమావేశం నిర్వహించారు. కౌన్సిల్ కమిటీలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు చైర్మన్‌గా, ప్రొఫెసర్ జి.రాజేంద్రప్రసాద్ (రిజిస్ట్రార్- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ, శ్రీకాకుళం), డాక్టర్ ఎం.అనురాధ (బీఆర్ఏయూ సోషల్ వర్క్ అసిస్టెంట్ ప్రొఫెసర్), డాక్టర్ కె.స్వప్నవాహిని (బీఆర్ఏయూ బయోకెమిస్ట్రీ అసిస్టెంట్ (ప్రొఫెసర్), లయన్ నటుకుల మోహన్ (ఇండస్ట్రియలిస్ట్ శ్రీకాకుళం), వి.కృష్ణచంద్ (పీపీ/అడ్వకేట్ శ్రీకాకుళం), కొత్తలంక సుధ (జిల్లా ఉపాధి అధికారి శ్రీకాకుళం) తదితరులు సభ్యులుగా వ్యవహరించారు. అధ్యాపకులంతా కలిసికట్టుగా పనిచేసి కళాశాల ప్రగతికి కృషి చేయడాన్ని అభినందించారు. కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి.ఆదిలక్ష్మి, డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పి.కనకదుర్గ, పి.ప్రశాంత్, వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ సీహెచ్ కృష్ణారావు, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ ఎస్.పద్మావతి, అధ్యాపకులు డాక్టర్ బి.రాధాకృష్ణ, ఎస్.మాధవిలత, కె.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల డిమాండ్లు పరిష్కరించాలి

రణస్థలం: సర్పంచ్‌ల డిమాండ్లు ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గొండు శంకర్ డిమాండ్ చేశారు. రణస్థలంలో సర్పంచ్‌ల సంఘం గురువారం అఖిల పక్షసమావేశం నిర్వహించింది. సర్పంచ్‌లకు ప్రాధాన్యత పెరగాలని, స్థానిక సంస్థలకు కల్పించిన హక్కుల మేరకు అధికారాలు అప్పగించాలన్నారు. భవిష్యత్‌లో ఉద్యమాలు చేస్తామన్నారు.

ఉమాజఠలేశ్వరునికి లక్ష బిళ్వార్చన



పూజలందుకుంటున్న స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలోని ఉమాజఠలేశ్వరస్వామి ఆలయంలో స్వామి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా గురువారం లక్ష బిళ్వార్చన పూజలు నిర్వహించారు. అర్చకులు అశ్వినీకుమార్, మహేష్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించార.